వాహనాల రాకపోకలను అనుమతించాలి

పురుషోత్తమరావు, సురేశ్‌లతో కలిసి గోషామహల్ ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ట్రాఫిక్ ఏసీపీ ధనలక్ష్మి

అబిడ్స్, మార్చి 11: గోషామహల్ ప్రధాన రహదారిలో నాలా కూలిపోవడంతో వాహనాలు దారి మళ్లించగా పునరుద్ధరించాలని నాయకులు ఆల పురుషోత్తంరావు, సురేశ్‌ముదిరాజ్ విజ్ఞప్తి మేరకు గోషామహల్ ట్రాఫిక్ ఏసీపీ ధనలక్ష్మి, ఇన్‌స్పెక్టర్ బాలాజీ, జీహెచ్‌ఎంసీ ఏఈ మహేందర్ ఆ ప్రాంతాన్ని సందర్శించారు. గోషామహల్ ప్రధాన రహదారి మీదుగా వాహనాల రాకపోకలను నిలిపివేయడంతో వ్యాపారులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు పేర్కొన్నారు. వెంటనే ద్విచక్ర వాహనాల రాకపోకలు సాగేలా చర్యలు తీసుకోవాలని వారు ఏసీపీ ధనలక్ష్మికి విజ్ఞప్తి చేశారు. ఇందుకు ఆమె వాహనాల రాకపోకలను పునరుద్ధరించేందుకు సానుకూలంగా ఉన్నట్లు తెలిపారు. గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ ట్రాఫిక్ ఏసీపీ, ఏఈ లతో మాట్లాడి నాలా పైకప్పు నిర్మాణ పలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని కోరినట్లు తెలిపారు.

పైప్‌లైన్ నిర్మాణ పనుల పరిశీలన

జాంబాగ్ డివిజన్ పరిధిలోని గోషామహల్ ప్రాంతంలో నూతనంగా నిర్మిస్తున్న పైపులైన్ పనులను కార్పొరేటర్ రాకేశ్ జైస్వాల్ పరిశీలించారు. వాటర్ వర్క్స్ హిందీనగర్ మేనేజర్ కుల శేఖర్‌తో కలిసి పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మురళి , సుధీర్, మయూర్, రఘు , రామకృష్ణ, ప్రవీణ్, పవన్ తదితరులు పాల్గొన్నారు. – అబిడ్స్, మార్చి 11

పటేల్‌నగర్‌లో విద్యుత్ స్తంభం ఏర్పాటు

విద్యుత్ స్తంభం ఏర్పాటును పరిశీలిస్తున్న కార్పొరేటర్

గోల్నాక, మార్చి 11: అంబర్‌పేట డివిజన్ పటేల్ నగర్ చౌరస్తాలో విద్యుత్ స్తంభం ప్రమాదకరంగా మారింది. స్థానికుల ఫిర్యాదు మేరకు కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్ ఈ విషయంపై విద్యుత్ శాఖ అధికారులచే మాట్లాడారు. విద్యుత్ స్తంభాన్ని ఆ శాఖ అధికారులు మంగళవారం తొలగించి, దాని స్థానంలో కొత్త సిమెంట్ స్తంభాన్ని ఏర్పాటు చేశారు. ఈ పనులను కార్పొరేటర్ దగ్గరుండి పరిశీలించారు. కొత్త స్తంభం ఏర్పాటు చేయడంతో స్థానికులతో పాటు వాహనదారులు కార్పొరేటర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

పార్టీ కోసం పనిచేసే వారికి ఎల్లప్పుడూ గుర్తింపు

ఎమ్మెల్సీ కవితను కలిసిన బీఆర్‌ఎస్ నాయకులు

● ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

మెహిదీపట్నం, మార్చి 11: ప్రజలకు రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు అమలుచేసిన సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ఎండగడుతూ పార్టీ కోసం పనిచేసే నాయకులు, కార్యకర్తలకు ఎల్లప్పుడూ గుర్తింపు ఉంటుందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను పాత నగరం నియోజకవర్గాలకు చెందిన ఇన్‌చార్జులు ఆజంఅలీ, జీవన్‌సింగ్, సీహెచ్ ఆనంద్‌కుమార్‌గౌడ్, సురేందర్‌రెడ్డి, ఇనాయతుల్ల భాక్రి, సలావుద్దీన్ లోది తదితరులు కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. పార్టీ పటిష్టతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు.

ఆకట్టుకున్న సిరిశక్తి పెయింటింగ్‌ఎగ్జిబిషన్

చిత్రకారులతో వక్తలు సిరిస్వామి, శివకుమారి, వెంకటరమణ

రవీంద్రభారతి, మార్చి11: సిరిఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెయింటింగ్ సంస్థ తన 30 ఏండ్ల ప్రస్థానాన్ని పురస్కరించుకొని అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సిరిశక్తి పేరుతో ఏర్పాటు చేసిన మెగా పెయింటింగ్ ఎగ్జిబిషన్ జేఎన్‌టీయూ ఫైన్ ఆర్ట్స్ కాలేజీ నెహ్రూ ఆర్ట్స్ గ్యాలరీలో 3వ రోజు కార్యక్రమంలో ప్రముఖులు పాల్గొన్నారు. సిరిలో శిక్షణ పొందిన118 మంది మహిళా చిత్రకారుల పెయింటింగ్‌లు ఈ మెగా ఎగ్జిబిషన్‌లో చోటు చేసుకున్నాయని నిర్వాహకులు సిరిస్వామి, శివకుమారి దంపతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గీతా భాస్కర్, సుబంద భట్టాచారి, డీఎన్ ప్రసాద్, జి.అనీరావు,శ్రీసౌమ్య వారణాశి, ప్రీతి సంయుక్త, హరిత, శేషబ్రహ్మం తదితరులు అతిథులుగా పాల్గొని చిత్రకారులను సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత చొక్కాపు వెంకటరమణ సమన్వకర్తగా వ్యవహరించారు. పెయింట్ ఎగ్జిబిషన్ మార్చి 15 తేదీవరకు ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

అమరవీరుల కుటుంబాలకు న్యాయం చేయాలి

తెలుగు యూనివర్సిటీ, మార్చి 11: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టిన విధంగా అమరుల కుటుంబాలకు 250గజాల ఇంటి స్థలంతో పాటు 25వేల పెన్షన్ స్కీంను అమలు చేస్తామని ప్రగల్భాలు పలికి గద్దెనెక్కిన సీఎం రేవంత్‌రెడ్డి కనీసం తమకు అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వకపోవడం సిగ్గు చేటని అమరవీరుల కుటుంబాల వేదిక అధ్యక్షుడు నరేశ్‌నాయక్ విమర్శించారు. అసెంబ్లీ సమీపంలోని గన్ పార్క్‌లో అమరవీరుల ఫొటోలను ప్రదర్శిస్తూ కుటుంబ సభ్యులు చేపట్టిన నిరసన సందర్భంగా నరేశ్‌నాయక్ మట్లాడుతూ..ప్రజా పాలనలో అమరవీరుల కుటుంబాలకు న్యాయం చేయాలని లేని పక్షంలో భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీని అమరుల కుటుంబ సభ్యులే మట్టికరిపిస్తారని హెచ్చరించారు. అమరవీరుల కుటుంబాల ప్రస్థావన తీసుకుని వచ్చి అధికారంలోకి వచ్చిన రేవంత్‌రెడ్డి ప్రస్తుతం వారి గురించి పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. 12వందల మంది అమరుల త్యాగాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణలో వారి కుటుంబాలకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

గంజాయి సరఫరా దారుల అరెస్ట్..

30కేజీ ల గంజాయి, ద్విచక్రవాహనం, నాలుగు ఫోన్లు స్వాధీనం

పట్టుకున్న గంజాయితో సహా నిందితులను చూపిస్తున్న పోలీసులు

చార్మినార్, మార్చి 11: గంజాయి అమ్మకాలు జరుగుతున్నాయానే విశ్వాసనియా సమాచారం అందడంతో ఓ ఇంటిపై దాడి చేసినట్లు టాస్క్ ఫోర్స్ అదనపు డీసీపీ అందే శ్రీనివాస రావు తెలిపారు. అదనపు డీసీపీ తెలిపిన వివరాల ప్రకారం.. ఉత్తర్ ప్రదేశ్ రాంపూర్‌కు చెందిన మహమ్మద్ యాసిన్ గంజాయి ని సరఫరా చేస్తూ తప్పించుకు తిరుగుతున్నాడు. జైలుకు వెళ్లి వచ్చినా పద్ధతి మార్చుకోకుండా తన వ్యవహారాన్ని కొనసాగిస్తున్నాడు. ఇటీవల జైలు నుంచి విడుదలై హైదరాబాద్ హుస్సేనీ ఆలంలోని ముర్గీచౌక్‌లో నివాసం ఉంటున్నాడు. ఇక్కడ ఒక సెలూన్‌ను లీజుకు తీసుకుని జీవనోపాధి పొందుతున్నట్లు అందరినీ నమ్మించి, గంజాయి సరఫరా ప్రారంభించాడు. తన పాత సహచరులు ఒడిస్సా రాష్ట్రానికి చెందిన గోపాల్, ఉత్తమ్‌లతో కలిసి అక్కడ 30కేజీ ల గంజాయిని కొనుగోళు చేసి నగరానికి తెచ్చారు. గంజాయిని ధూల్ పేట్ ప్రాంతానికి చెందిన కిషన్ అనే వ్యక్తికి అందించడానికి సిద్ధం చేసుకున్నారు. నిందితులపై విశ్వాసనీయ సమాచారం అందుకున్న సౌత్ ఈస్ట్ టాస్క్ ఫోర్స్ పోలీసులు హుస్సేని ఆలం పోలీసులతో కలిసి నిందితుడి ఇంటిపై దాడి చేసి 30కేజీల గంజాయి తోపాటు యాసిన్, గోపాల్, ఉత్తమ్‌లను అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. మరో నిందితుడు కిషన్ పరారిలో ఉన్నట్లు వెల్లడించారు. నిందితుల వద్ద నుంచి 4 ఫోన్‌లు, ఓ ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. సౌత్, ఈస్ట్ జోన్ టాస్క్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ ఎస్. సైదాబాబు, హుస్సేనియాలం ఇన్స్పెక్టర్. సురేందర్, ఎస్ఐలు పి. సాయిరాం, ఎం. మధు పాల్గొన్నారు.

అక్రమ కనెక్షన్లపై విజిలెన్స్ విచారణ జరిపించాలి

వాటర్ వర్క్స్ఎండీ అశోక్ రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న బిఆర్ ఎస్ పార్టీ నాయకులు ఆనంద్ కుమార్‌గౌడ్

అబిడ్స్ మార్చి 11: అక్రమ కనెక్షన్లపై విజిలెన్స్ విచారణ జరిపించాలని గోషామహల్ నియోజకవర్గం బీఆర్ ఎస్ నాయకుడు ఎం. ఆనంద్ కుమార్‌గౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన జలమండలి ఎండీ అశోక్ రెడ్డిని ఆయన కార్యాలయంలో కలిసి అక్రమ కనెక్షన్లపై విచారణ జరిపించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. గోషామహల్ నియోజకవర్గంలో విచ్చలవిడిగా కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలకు అధికారులు ఇల్లీగల్ గా మంచినీటి డ్రైనేజీ కనెక్షన్లు ఇచ్చి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని వివరించారు. అక్రమ కనెక్షన్లను పరిశీలించేందుకు ఒకరోజు సమయం కేటాయించాలని ఆయన జలమండలి ఎండీని కోరారు. అక్రమ కనెక్షన్లతో బిల్డర్లు, భవన యజమాన్యాలు కోట్లాది రూపాయలు జలమండలికి గండి కొడుతున్నారని తెలిపారు. గోషామహల్‌లో ఎక్కడ చూసినా మోరీలు పొంగి పొర్లుతున్నాయని, మంచినీటిలో కలుషిత నీరు సరఫరా అవుతుందని వివరించారు. అక్రమంగా నిర్మించిన కాంప్లెక్స్ లో భవనాలకు సంబంధించిన డ్రైనేజీ పైప్ లైన్‌ను బస్తీల ప్రజలకు సంబంధించిన మురుగునీటి పైప్‌లైన్‌లో అక్రమంగా కలపడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బస్ డిపో వద్ద హోటల్లు, లాడ్జింగ్‌ల్లో, బేగం బజార్ తదితర ప్రాంతాల్లో అక్రమ నిర్మాణాలకు అక్రమంగా కనెక్షన్లు ఇచ్చారని అన్నారు రా బోయే ఉగాది నుంచి శ్రీరామనవమి వరకు ప్రజలు ఎంతో పవిత్రంగా నవరాత్రులు నిర్వహించుకుంటారని రోడ్లపై గల్లీలో మురుగునీరు పారుతుంటే వారు మురుగునీటిలో నుంచి ఆలయాలకు వెళ్లాల్సిన దుస్థితి తలెత్తుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన జలమండలి ఎండీ అశోక్‌రెడ్డి వెంటనే విచారణ జరిపించాలని విజిలెన్స్ అధికారులు, డీఓపీ అధికారికి ఆదేశాలు జారీ చేశారని ఆనంద్ కుమార్‌గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జాంబాగ్ డివిజన్ బీఆర్ఎస్ మైనార్టీ విభాగం నాయకులు అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ సంక్షేమానికి రూ.20వేల కోట్లు కేటాయించాలి

సమావేశంలో మాట్లాడుతున్న బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం

కాచిగూడ, మార్చి 11: రాష్ట్ర ప్రభుత్వం వచ్చే బడ్జెట్లో బీసీల సంక్షేమానికి రూ.20వేల కోట్లను కేటాయించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం కాచిగూడలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వచ్చే ఆర్థిక సంవత్సరానికి బీసీ బడ్జెట్‌ను రూ.20 వేల కోట్లకు పెంచాలని పేర్కొన్నారు. ఏపీలో బీసీలకు రూ.38 వేల కోట్ల బడ్జెట్‌ను కేటాయించారని గుర్తు చేశారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక బీసీ గురుకుల పాఠశాలను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో 290 బీసీ గురుకుల పాఠశాలలు ఉన్నప్పటికీ వాటిలో సరైన వసతులు లేక విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. గురుకులాలకు ప్రభుత్వం వెంటనే సొంత భవనాలను నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. బడ్జెట్‌లో బీసీలకు నిధులను కేటాయించడంలో నిర్లక్ష్యం వహిస్తే వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బీసీలు తగిన గుణపాఠం చెబుతారని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నీల వెంకటేశ్, నందకుమార్, వేముల రామకృష్ణ, సూర్యనారాయణ, మణికంత, ఉదయ్, జయంతిగౌడ్ దితరులు పాల్గొన్నారు.

బీసీ మహిళల సబ్ కోటాకు రక్షణ కల్పించాలి

బీసీ మహిళా పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మహేశ్ కుమార్‌గౌడ్, గుజ్జ కృష్ణ

కాచిగూడ, మార్చి 11: కేంద్ర ప్రభుత్వం చట్టసభలలో మహిళలకు కేటాయించిన 33 శాతంలో బీసీ మహిళలకు 50శాతం కేటాయించాలని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ కేంద్రాన్ని డిమాండ్ చేశారు. కేంద్రం బీసీ మహిళలకు 50 శాతం సబ్ కోటాను కల్పించాలని కోరుతూ ఈ నెల 18వ తేదీన బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, ఉపాధ్యక్షురాలు జయంతి గౌడ్ ఆధ్వర్యంలో ఢిల్లీలో మహిళా శంఖారావాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. సందర్భంగా వారు పోస్టర్‌ను ఆవిష్కరించారు.

శ్రీకాంత్ చారికి బెస్ట్ సోషల్ సర్వీస్ అవార్డు

ప్రజలకు ఉత్తమ సేవలు అందిస్తూ బోనాలలో తెలంగాణ రాష్ట్ర ప్రతిష్ట కోసం కృషి చేస్తున్న గోల్కొండ బోనాల కులవృత్తుల సంఘం ఉపాధ్యక్షుడు బి.శ్రీకాంత్ చారికి బెస్ట్ సోషల్ సర్వీస్ అవార్డును మంగళవారం గోల్కొండ ఏసీపీ సయ్యద్ ఫయాజ్ అందించారు. ఈ కార్యక్రమంలో కుల వృత్తుల సంఘం సలహాదారు సాయిబాబాచారి, మహంకాళి ఆలయ పూజారి సురేశ్‌చారి పాల్గొన్నారు.

– మెహిదీపట్నం, మార్చి 11

ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతర కృషి

కాచిగూడ, మార్చి 11: రాజకీయాలకు అతీతంగా డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు కాచిగూడ కార్పొరేటర్ ఉమా యాదవ్ అన్నారు. డివిజన్ లోని మరియార్ పట్టి, చప్పల్ బజార్, మోతిమార్కెట్, సూనార్ గల్లీ ప్రాంతాలలో లోప్రెషర్‌తో తాగు నీరు వస్తుందని స్థానికులు కార్పొరేటర్‌కు ఫిర్యాదు చేయగా జలమండలి డీజీఎం కృష్ణ, ఏఈ వెంకటేశ్,వర్క్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్ యాదవులతో కలిసి లో ప్రెషర్ నీటి ప్రాంతాలను పరిశీలించారు. ఎండాకాలంలో మంచినీటి సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని కార్పొరేటర్ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో కన్నె రమేశ్‌యాదవ్, పాటిల్, ఆశిశ్, భీమ్‌రాజ్, రూప కిరణ్, సంతోష్, సూరి, రవి యాదవ్, కృష్ణ పాల్గొన్నారు.

మక్కా మసీదులో ఏర్పాట్లు పూర్తి చేశాం

మక్కా మసీదులో ఏర్పాట్లను పూర్తి చేశామని చార్మినార్ ఎమ్మెల్యే ముజఫర్ అలీ తెలిపారు. మంగళవారం ఎమ్మెల్యే మక్కా మసీద్‌లో పర్యటించి, మాట్లాడుతూ రంజాన్ మాసంలో మసీదుల్లో కొనసాగే ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొనే వారికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు. రంజాన్ మాసంలో రోజుకు 5 సార్లు నమాజ్ నిర్వహించే వెసులు బాటు కల్పిస్తున్నామని అన్నారు. పవిత్ర మాసం ముగిసే వరకు మక్కా మసీదులో ప్రతిరోజూ మైనార్టీ వెల్ఫేర్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును కొనసాగిస్తున్నామని తెలిపారు.

– చార్మినార్, మార్చి 11

దాసోజుకు ఎమ్మెల్సీ ఇవ్వడంపై కేసీఆర్‌కు కృతజ్ఞతలు

రవీంద్రభారతి, మార్చి11: విశ్వబ్రాహ్మణ ముద్దు బిడ్డ బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్‌కు ఎమ్మెల్సీ పదవి ఇవ్వడం పట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మంగళవారం రాష్ట్ర విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ మాతృసంఘం అధ్యక్షుడు వేములవాడ మదన్‌మోహన్, గౌరవ అధ్యక్షుడు లాలుకోట వెంకటాచారి, ప్రధాన కార్యదర్శి చొల్లెటి కృష్ణామాచార్యులు, కోశాధికారి రాగిఫణి రవీంద్రచారి మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణ,విశ్వకర్మలకు ఇప్పటి వరకు ఏ పార్టీ కూడా తగిన రాజకీయ ప్రాధాన్యత ఇవ్వలేదని, కేసీఆర్ దాసోజు శ్రవణ్‌కు ఎమ్మెల్సీ ఇవ్వడం హర్షణీయమన్నారు. అలాగే 40 ఏండ్లుగా బీజేపీ అభివృద్ధి కోసం పనిచేస్తున్న తల్లోజు ఆచారికి రాష్ట్ర అధ్యక్షపదవి ఇవ్వాలని ప్రధాని నరేంద్ర మోదీకి విజ్ఞప్తి చేశారు. రాజకీయాలకు అతీతంగ అన్ని పార్టీలు జాతీ బిడ్డలకు అవకాశాలు కల్పించాలని వారు పేర్కొన్నారు.

భార్య చనిపోయిందని భర్త ఆత్మహత్య

కాచిగూడ, మార్చి 11: భార్య చనిపోవడంతో మనస్థాపం చెంది పెయింటర్ రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన కాచిగూడ రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం జరిగింది. హెడ్ కానిస్టేబుల్ సమ్మయ్య తెలిపిన వివరాల ప్రకారం.. ఫలక్‌నుమా ప్రాంతానికి చెంది నకావేటి శంకర్(58) పెయింటర్. సోమవారం అర్ధరాత్రి ఫలక్‌నుమా రైల్వే స్టేషన్ యార్డ్‌లో మనస్థాపంతో గుర్తుతెలియని రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీస్ లు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సమ్మయ్య తెలిపారు.

వృద్ధురాలు అదృశ్యం

జానమ్మ

కాచిగూడ, మార్చి 11: కూతురింటికి వెళ్లిన వృద్ధురాలు అదృశ్యమైంది. కాచిగూడ అడ్మిన్ ఎస్ఐ డి.సుభాష్ వివరాల ప్రకారం.. మెహిదీపట్నం ప్రాంతానికి చెందిన లింగయ్య భార్య (75) సోమవారం తిలక్ నగర్ ఇందిరానగర్ లో ఉంటున్న కూతురు ఇంటికి వచ్చింది. మంగళవారం ఇంట్లోంచి బయటికి వెళ్లిన జానమ్మ ఇప్పటివరకు తిరిగి రాలేదు. చుట్టుపక్కల ప్రాంతంలో వెతికినా ఆచూకీ లభించకపోవడంతో మనవరాలు చైతన్య కాచిగూడ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. మిస్సింగ్ నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు అడ్మిన్ ఎస్ఐ తెలిపారు.

చిత్తశుద్ధితో మహిళలు దేన్నైనా సాధించగలరు

సుల్తాన్ బజార్, మార్చి 11: చిత్తశుద్ధితో లక్ష్యంపై గురిపెడితే మహిళలు దేన్నైనా సాధించ గలరని రాష్ట్ర మహిళా శిశు సంక్షే మ శాఖ మంత్రి సీతక్క అన్నారు. తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ (టీటీఏ) మహిళా ఫోరం ఆధ్వర్యంలో వర్చువల్‌గా మహిళా దినోత్సవాలను అధ్యక్షుడు మల్లిపెద్ది నవీన్‌రెడ్డి అధ్యక్షతన సోమవారం రాత్రి నిర్వహించారు. ఈ ఉత్సవాలకు ముఖ్య అతిథిగా మంత్రి సీతక్క హాజరై మహిళా సాధికారత కోసం ఆమె చేసిన పోరాటాన్ని వివరించారు. ప్రత్యేక అతిథులుగా ఐపీఎస్ అధికారిణి సుమతి బడుగుల హాజరయ్యారు. ఈ సందర్భంగా మల్లిపెద్ది నవీన్‌రెడ్డి మాట్లాడుతూ టీటీఏ వ్యవస్థాపకుడు డాక్టర్ పైళ్ల మల్లారెడ్డి సలహా కమిటీ అధ్యక్షుడు డాక్టర్ విజయపాల్‌రెడ్డి, సహాధ్యక్షుడు డాక్టర్ మోహన్‌రెడ్డి, సభ్యులు భరత్‌రెడ్డి మాదాడి, శ్రీను అనుగు, మాజీ అధ్యక్షుడు వంశీ రెడ్డి కంచరకుంట్ల ప్రోత్సాహం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమాకి కృషి చేసినందుకు టీటీఏ మహిళా కమిటీ సలహాదారు పల్లవి రెడ్డి రామిడి, ఎగ్జిక్యూటివ్ డెరైక్టర్ కవితారెడ్డి, మీడియా కమ్యూనికేషన్స్ డెరైక్టర్ దీపికారెడ్డి నల్ల, జనరల్ సెక్రటరీ శివరెడ్డి కొల్లా, జాయింట్ సెక్రటరీ నిశాంత్, ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ నర్సింహ పెరుక, డెవలప్‌మెంట్ డెరైక్టర్ ప్రవీణ్ చింత, సేవాడేస్ కో ఆర్డినేటర్ విశ్వ కంది, వెబ్ కమిటీ నరేందర్‌రెడ్డి యరవ, షార్లెట్ బృందం లక్ష్మీకాంత్ రామిడి, రమేశ్ చింతకుంట్లకు కృతజ్ఞతలు తెలిపారు.

జోగులాంబ ఆలయ ఈఓ పురేందర్, అర్చకుడు ఆనంద్ శర్మలపై సమగ్ర విచారణ జరిపించాలి

రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను ఆమె చాంబర్లో కలిసి ఫిర్యాదు చేస్తున్న కొత్తకోట ఆశ్రమం అర్చకుడు శివానంద స్వామి, వీహెచ్‌పీ అలంపూర్ నగర ప్రముఖ్ కే వెంకటేశ్వర్లు జోగులాంబ జిల్లా అర్చకులు, స్వామీజీలు

సుల్తాన్ బజార్, మార్చి 11: శక్తి పీఠం అలంపూర్ జోగులాంబ ఆలయ ఈఓ పు రేందర్, ప్రధాన అర్చకుడు ఆనంద్ శర్మల అవినీతిపై సమగ్ర విచారణ జరపాలని కొత్తకోట ఆశ్రమ అర్చకుడు శివానంద స్వామి, వీహెచ్‌పీ అలంపూర్ టౌన్ అధ్యక్షుడు కే వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం బొగ్గులకుంటలోని దేవాదాయ, ధర్మాదాయ శాఖ రాష్ట్ర ప్రధాన కార్యాలయం ముందు హిందూ ధార్మిక సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆలయ ప్రధాన అర్చకుడు ఆనంద్‌శర్మపై క్రిమినల్ కేసులు ఉన్నందున సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. మూడు నెలలుగా ఆనంద్ శర్మపై ఆరోపణలు వస్తున్నా దేవాదాయ శాఖ ఉన్నతాధికా రులు చూసీ చూడనట్టు వ్యవహ రిస్తున్నారని మండిపడ్డారు. ఆలయంలోని ఆభరణాలు మాయం, పూజారి, ఈఓ ల అవినీతి పై ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపితే నిజాలు బయట పడతాయని అన్నారు. ఆలయంలో చీడ పురుగులు దూరి అరాచక శక్తిగా మారారని, ఏన్నో ఏండ్లుగా అక్కడే తిష్టవేసిన ఆనంద్ శర్మ ప్రమేయం లేకుండా చీమ కూడా లోపలికి ప్రవేశించదని ధ్వజమె త్తారు. ఈఓ, స్థానిక ఎంఎల్ఏ ను సైతం లెక్కచేయడని అతడి వ్యవహార శైలి ఎలా వుందో ఊహించు కోవచ్చని అన్నారు. దేవాలయం, పూజలపై మాత్రమే దృష్టి పెట్టాల్సిన పూజారి కర్నూలులోని ఓసినిమా థియేటర్‌కి కుటుంబంతో వెళ్లిన అలంపూర్ ఎంఎల్ఏ విజయుడి కుబుంబ సభ్యుల ఫొటోలను తీయడంతో పట్టుకున్న ఎమ్మెల్యే.. ఎవరని ఆరాతీస్తే.. జోగులాంబ ఆలయ అర్చకుడు ఆనంద్ శర్మగా తేలిందని వారు తెలిపారు. ఆగ్రహించిన ఎమ్మెల్యే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని, అట్రాసిటీ కేసు పెట్టడంతో విషయం తెలుసుకున్న ఆనంద శర్మ ఆలయం నుంచి పరారయ్యాడని అన్నారు. ఇరవై రోజుల తరువాత బెయిల్ తీసుకుని తిరిగి ఆలయంలో విధుల్లో చేరాడని తెలిపారు. జోగులాంబ ఆలయంలో పనిచేస్తే స్వామివారి ఆలయంలో పనిచేయడానికి వీల్లేదని, ఆనంద్‌శర్మ మాత్రం రెండు ఆలయాల్లో పని చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాన అర్చకుడిగా ఉన్నప్పటికీ తనకు ఇష్టం ఉంటే నే పూజ చేస్తాడని, నచ్చని వాళ్లు ఎంత పెద్ద వారు వచ్చినా కనిపించడని అన్నారు. ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి వర్గం ఎవరు వచ్చినా ప్రొటోకాల్ కూడా పాటించడని ఎన్నోసార్లు ఫిర్యాదులు చేశారని గుర్తు చేశారు. ఇంత జరుగుతున్నా ఆలయ ఈవో పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. ఆనంద్ అక్రమాల్లో పురేందర్‌కు వాటా ఉందన్న ఆరోపణలు ఉన్నాయని అన్నారు. ఇద్దరు కలిసి ఆలయానికి రావాల్సిన ఆదాయానికి గండి కొడుతున్నారనీ పాలక మండలి సభ్యులు సైతం ఆరోపించారని వివరించారు. దేవాలయానికి వచ్చే డొనేషన్లు, చందాల్లో సగానికి పైగా నొక్కేసి ఇద్దరూ జేబులు నింపుకుంటున్నారన్న ఆరోపణలు వస్తున్నా.. పూజారి ఆనంద్ శర్మపై ఈవో ఫిర్యాదు చేయకపోవడం వెనుక మతలబు ఏంటన్నది అర్థం అవుతుందని మండి పడ్డారు. ఆలయ ఈవో పురేందర్ అక్రమ ఆస్తులపై ఇటీవలే ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్ దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ, మంత్రి కొండా సురేఖకు సైతం ఫిర్యాదు చేశారని అన్నారు. అలాగే విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్ మెంట్ కమిషనర్ దృష్టికి సైతం తీసుకెళ్లడం జరిగిందని అన్నారు. ఆలయానికి వస్తున్న డొనేషన్లు, ఆస్తులపై ఆడిట్ చేయాలని వారు డిమాండ్ చేశారు. స్పందించిన ప్రిన్సిపల్ సెక్రెటరీ తక్షణం విచారణ చేసి నివేదిక ఇవ్వాలని ఎండోమెంట్ కమిషనర్‌ను ఆదేశించినట్లు తెలిపారు. సీ రంగస్వామ